## విలేఖరులకు సూచన

సంతకములులేని వార్తలుగానీ, వ్యాసములుగానీ ప్రచురింపబడవు. ప్రచురింప నిష్టపడని వారి పేర్లు రహస్యముగ నుంచబడును. సాధ్యమైనంతవరకూ దీర్ఘ వ్యాసములు వ్రాయుట మానుకొనవలెను. జిలుగువ్రాతలు ప్రచురించుట కష్టసాధ్యము.

విలేఖరుల అభిప్రాయములకు సంపాదకులు ఉత్తరవాదులుకారు.

—సంపాదకుడు.


# జమీన్ రైతు

**4-7-1941**


## ఆలస్య మమృతం విషం

పదునాలుగు యూరోపురాజ్యాలను దిగమ్రింగి, హిట్లరు, బ్రహ్మాండమైన రషియా సామ్రాజ్యాన్ని కత్తికట్టి నులుముచూ, బ్రిటనుమీద కాలుదువ్వుచుండు నీతరుణములో బ్రిటను ఆత్మసంరక్షణకొరకు ఎంతటి ప్రచండప్రయత్నాలు చెయ్యవలసి ఉంటుందో మనమైతే సులభంగా ఊహింపజాలము. హిట్లరుతో పోరాడుటకు సకల సహాయమును చక్కబెట్టగలిగిన హిందూదేశము, తమసంకెళ్లను సడలించినచో యథేచ్ఛగా సహాయపడగలమని ఎంత బ్రతిమాలినను, బ్రిటీషు సింహము చలింప నిష్టపడుటలేదు. సంవత్సరములు గడచిపోవుచున్నవి. దేశములో తీవ్రసంచలనము కలుగుచున్నది. ఇండియా కార్యదర్శి అమెరీప్రభువుగారు మాత్రము తొణకడు. తొందరపడవద్దంటాడు. చక్కగా ఆలోచించుకొందు అని దువ్వుతాడు. ఈలాంటి శాంతప్రదమగు రాజనీతి నొక ఇండియాపట్ల బ్రిటను అనుసరించుట క్రొత్త పద్ధతికాదు. తీవ్ర అంతర్జాతీయ రాజకీయములందీ సూత్రము కొన్నేండ్లుగా అవలంబింపబడుచున్నది. అబిసీనియా మీద ఇటలీ దండెత్తి, అమాయక ప్రజలను చిత్రవధ గావించునపుడు, అబిసీనియాచక్రవర్తి తనకు సహాయము నొసగుడని జాతిసమితివారిని ప్రార్థించినపుడు తొందర పడకుమని స్వస్తివాచకములు నుడివినారు. స్పెయినులో జరిగిన అంతఃకలహములలో జర్మనీ - ఇటలీలు ఫ్రాంకో సేనానికి వలసినంత సాహాయ్యమును పంపునపుడు, ప్రజాపక్షంవారు బ్రిటన్ సహాయము నపేక్షించినపుడు తొందరపడకూడదని తుదివరకూ ఊరడించారు. జెకోస్లోవేకియా అంతఃకలహాలలో కూడా కాలహరణం కావించి, జర్మనులతో సంప్రదించి, ఏమిగావించిరో మనమెఱుగుదుము. పోలెండు యమసదనమున కరుగుచూ ఆంగ్లసహాయమపేక్షించి నప్పుడు తొందరపడకుడని ఉపశమన సందేశాలు పంపించారు.

ఈ ఉపశమన వాక్యాలప్రచారము ఇంతలో లోకాన చక్కగా ప్రాకింది. ఇందలి మజా అన్ని దేశాలకు రుచించింది. జర్మనుసైన్యములు ఫ్రాన్సుదేశమును కబళించునపుడు ఫ్రాన్సు గావించిన ఆక్రందనమునకు అమెరికావగచుచూ తొందరపడవద్దు; ఇదిగో వచ్చెదనని, నేటికికూడా తనప్రయాణ సన్నాహాలను పూర్తిచేసుకొనుచునే ఉన్నది. ఇటలీదేశము బాల్కనులలో యుద్ధము ప్రారంభించి, గ్రీసురంగములో తగుల్కొని జర్మనుల సహాయ మపేక్షించినపుడు ఆగుము; ఆగుముఅనిరి. ఈరాక్ నందు తిరుగుబాటుచేసిన రషీదాలీ జర్మనుసహాయము నపేక్షించినపుడు తొందరపడకుడనియే సలహా యొసగబడినది. అట్లాంటిక్ మహాసముద్రములో జర్మనుల నౌకాధాటికి తాళజాలక బ్రిటను అమెరికను సహాయమును ఆశ్రయించినపుడు తొందరపడకుడనియే ప్రత్యుత్తరమువచ్చినది. క్రీట్ యుద్ధరంగములో బ్రిటను నష్టపడుతూ అమెరికాను కలవరించినను అదేజవాబు వచ్చింది. నేడు రుషియాకును, జర్మనీకిని పోరాటము తీవ్రముగ జరుగుచుండువేళలో, రష్యన్లు అడుగకుండినను, తనఅభయహస్తమును జాచినది బ్రిటను. అమెరికా కూడా అవ్వో అంటుంది. నిజమైన సహాయం ఇవ్వమంటే ఆగుము, తొందరపడవద్దు అని వచ్చుచున్నది ప్రత్యుత్తరము. సిరియాలో విచీ ఫ్రెంచివారు బ్రిటిషువారి ధాటికోర్వలేక జర్మనులను సహాయము కోరితే, తొందరపడవద్దు అని జవాబువచ్చింది. ఆరుసంవత్సరాలుగా చీనాదేశము జపానుతో పోరాటము సాగించుచూ, ఆక్సిసురాజ్యాలకు ప్రబల శత్రువులగు మిత్రమండలివారిని సహాయము నడిగినపుడు తొందరపడవద్దు అంటారు. జపానుకు ప్రబలశత్రువైన రుష్యాకూడా, ఉపశమన సహాయం చేయునేగాని, వ్యవహారం పూర్తియగు మార్గాన్ని అన్వేషింపదు. జర్మనీ రుషియాలమధ్య నేడు జరుగుచుండు పోరాటం ప్రపంచ మహాసంగ్రామంలో ప్రధానఘట్టం కాబోతూ ఉంది. రుష్యా జర్మనీచేతులలో ఓడినదా, జపాను పురోభివృద్ధికి ఆటంకము కాగలదు. రుషియా గెలిచినదా జపానునకు అపాయకరమైన పరిస్థితులేర్పడక తప్పినదిగాదు. జపాను నేడు జర్మనీని నమ్ముకొని రుష్యామీద పడనా! జర్మనీకి యీయుద్ధంలో పరాజయం కలిగినా, యుద్ధమధ్యంలో సంధికుదిరినా, జపానుపరిస్థితియేమి?

జపాను ఒకవేళ నేడు జర్మనీతో కలసి, ఆక్సిసు రాజీసూత్రములకు కట్టుపడి రుషియామీద యుద్ధము ప్రకటించెనా రుషియాకు నేడు బ్రిటను - అమెరికా లెవ్విధముగ సహాయము చేయజాలకయున్నవో, జర్మనీ - ఇటలీలుగూడా జపానునకు సహాయము చేయజాలవు. ప్రక్కలోని బల్లెములవలె కాచుకొనియుండు బ్రిటను-అమెరికనుల ప్రతిఘటనము దుర్భరముగాగలదు. ఈపరిస్థితులన్నిటిని గమనించియే కాబోలును జపాను మంత్రాంగమువారు అంతర్జాతీయ, రాజకీయవాతావరణమునంతా సావధానముగా సింహావలోకనము గావించి కావించి, తొందరపడరాదు; ఏమరి మాత్రము ఉండరాదు అని తీర్మానించుకున్నారు.

'కార్యనిర్వాహణ శాఖవారు యేనాడుగాని తొక్కులాడ గూడదు. దీర్ఘ చర్చలను గావించి, యొకతెన్నునకు వచ్చుట శాసననిర్మాతలపని' అనురాజనీతి సూత్రముకద్దు. పైన 'తొందరపడరాదు' అను సూత్రము నవలంబించిన దేశములగతియేమయ్యెనో చరిత్ర ఘోషపెట్టుచున్నది. నేటి ప్రపంచ యుద్ధమున కంతటికిని కార్యనిర్వాహకవర్గమువారు అదనెరిగి కార్యరంగమున కుఱుకకపోవుటయే కారణము. నెపోలియన్ చక్రవర్తి పతనమునకువాటర్లూ యుద్ధమునందు బ్లూచరుసేనాని కొన్ని క్షణము లాలసించుటయే కారణము. నార్వేయుద్ధములో జర్మనులు కొన్ని నిముసములు ముందడుగు వేయుటయే వారి అఖండవిజయానికి దోహదమైనది. రషియా జర్మనీపైపున బల్లెపుపోట్లను వేయనుండిన తరుణమున జర్మనీ అదనెఱిగి, ముందడుగు వేయుటవలన చరిత్ర వెనుకకు తిరిగింది. ప్రమాద సమయములందు ముందునతిన్న పాములవలె ప్రవర్తించుట అపాయకరమనియును, అదనెఱిగి వర్తించిన విజయప్రదమనియును సులభముగ తెలిసిపోవుచున్నది.

కాలము గడచిపోతూఉంది. మనముందుకు తొందరపడేది. కాలమేసకల సమస్యలను సమన్వయించుకొనగలదను మూర్ఖ విశ్వాసమును అమెరీప్రభువుగారు వదలుకొనవలసిన తరుణమాసన్నమైనది. ఆసియాఖండమును జర్మనులు దిగమ్రింగిన తర్వాత ఇంగ్లండు మాత్రము క్షేమముగ నుండగలదని యెవరనగలరు? మనసర్వసేనాని ఆకిన్‌లెక్ ప్రభువుగారి దేశమునుండి బదిలీ చేయబడి, మనకొసగిన హితవాక్యములు సర్వదా అవలంబనీయములు. శత్రువులను దూరమునుండియే ప్రతిఘటించుట యుద్ధనీతిగానీ, నెత్తిమీదికి వచ్చునంతవరకునూ ఏమరియుండుట తగదుఅనిరి. ఇది ఒక ఇండియాపట్లనే కాదనియును, ఇంగ్లండుపట్లను ఈనీతియే క్షేమంకరమనియును, బ్రిటను సేనలను అచటనే కేంద్రీకరించి అన్యదేశములను శత్రువులు దిగమ్రింగునపుడు దూరకచూచుచూ ఉండుట మిలిటరీనీతి కాదనియును 'తొందర పడరాదను' సిద్ధాంతము ప్రమాదకరమనియును మాసూచన. 'ఆలస్య మమృతం విషం' అనిరికదా పెద్దలు.

## వయోజన విద్య

ఏదో మనసులో వుంచుకొని, వయోజన విద్యాప్రచారంమీద గవర్నమెంటువారు ధ్వజమెత్తినారు. ఎత్తిన తర్వాత కాలం మారింది ఏకమ్యూనిష్టులమీద సంశయంతో ఈదెబ్బ తీసినారో, వారి మాతృకమైన రష్యాతో చర్చిలుమంత్రిగారు, హిట్లరు పుణ్యాన వియ్యమందినాడు. అమెరికా కూడా, అండగా నిలిచినట్లు పలుకుతూ వుంది. ఇక ఇండియాలోని కమ్యూనిష్టులమీద దండయాత్రలో యేమి అర్థమువుంది. కమ్యూనిష్టులను మనసులో వుంచుకొని, బ్రహ్మాస్త్రం ప్రయోగించారు అఖిల విద్యాప్రచారక ప్రపంచంమీద. ఈబాణం చక్కగా సాగితే అసలు ప్రజా ప్రభుత్వ సిద్ధాంతాలకు పునాదికమైన, నిర్బంధ విద్యావిధానమునకు వేరుపురుగు అగుచున్నది.

సంశయము చాలాచెడ్డది. ఈఉద్యమంలో ఏమోవుందని మూలచ్ఛేదానికి గడంగడం దూరాలోచన కాదేమోనని మాభయం.

## నెల్లూరుజిల్లా కాంగ్రెసువర్కర్ల సమావేశం

సైదాపురము [illegible] న జరుగ[illegible] కాంగ్రెసు సేవకుల సమావేశము శ్రీ [illegible] వెంకట్రామాజీగారు వచ్చుటకు వసతికలుగ[illegible] వాయిదావేయబడినట్లు తెలియుచున్న[illegible]

## విలేఖరులకు సూచన

సంతకములులేని వార్తలుగానీ, వ్యాసములుగానీ ప్రచురింపబడవు- ప్రచురింపనిష్టపడని వారి పేర్లు రహస్యముగ నుంచబడును. సాధ్యమైనంతవరకూ దీర్ఘ వ్యాసములు వ్రాయుట మానుకొనవలెను. జిలుగువ్రాతలు ప్రచురించుట కష్టసాధ్యము.

విలేఖరుల అభిప్రాయములకు సంపాదకులు ఉత్తరవాదులుకారు.

—సంపాదకుడు.


# జమీన్ రైతు

**4-7-1941**


## ఆలస్య మమృతం విషం

పదునాలుగు ఐరోపారాజ్యాలను దిగమ్రింగి, హిట్లరు, బ్రహ్మాండమైన రషియా సామ్రాజ్యాన్ని కుత్తికపట్టి నలుముచూ, బ్రిటనుమీద కాలుదువ్వుచుండు నీతరుణములో బ్రిటను ఆత్మసంరక్షణకొరకు ఎంతటి ప్రచండప్రయత్నాలు చెయ్యవలసి ఉంటుందో మనమైతే సులభంగా ఊహింపజాలము. హిట్లరుతో పోరాడుటకు సకల సహాయమును చక్కబెట్టగలిగిన హిందూదేశము, తమసంకెళ్లను సడలించినచో యథేచ్ఛగా సహాయపడగలమని ఎంత బ్రతిమాలినను, బ్రిటీషు సింహము చలింప నిష్టపడుటలేదు. సంవత్సరములు గడచిపోవుచున్నవి. దేశములో తీవ్రసంచలనము కలుగుచున్నది. ఇండియా కార్యదర్శి అమెరీప్రభువుగారు మాత్రము తొణకడు. తొందరపడవద్దంటాడు. చక్కగా ఆలోచించుకొందు అని దువ్వుతాడు. ఈలాంటి శాంతప్రదమగు రాజనీతి నొక ఇండియాపట్ల బ్రిటను అనుసరించుట క్రొత్త పద్ధతికాదు. తీవ్ర అంతర్జాతీయ రాజకీయములందీ సూత్రము కొన్నేండ్లుగా అవలంబింపబడుచున్నది. అబిసీనియా మీద ఇటలీ దండెత్తి, అమాయక ప్రజలను చిత్రవధ గావించునపుడు, అబిసీనియాచక్రవర్తి తనకు సహాయము నొసగుడని జాతిసమితివారిని ప్రార్థించినపుడు తొందర పడకుమని వప్తివాచకములు నుడివినారు. స్పెయినులో జరిగిన అంతఃకలహములలో జర్మనీ - ఇటలీలు ఫ్రాంకో సేనానికి వలసినంత సాహాయ్యమును పంపునపుడు, ప్రజాపక్షంవారు బ్రిటన్ సహాయము నపేక్షించినపుడు తొందరపడకూడదని తుదివరకూ ఊరడించారు. జెకోస్లోవేకియా అంతఃకలహాలలో కూడా కాలహరణం కావించి, జర్మనులతో సంప్రదించి, ఏమిగావించిరో మనమెఱుగుదుము. పోలెండు యుద్ధసదనమున కరుగుచూ ఆంగ్లసహాయమపేక్షించి నప్పుడు తొందరపడకుడని ఉపశమన సందేశాలు పంపించారు.

ఈ ఉపశమన వాక్యాలప్రచారము ఇంతలో లోకాన చక్కగా ప్రాకింది. ఇందలి మజా అన్ని దేశాలకు రుచించింది. జర్మనుసైన్యములు ఫ్రాన్సుదేశమును కబళించునపుడు ఫ్రాన్సు గావించిన ఆక్రందనమునకు అమెరికావగచుచూ తొందరపడవద్దు; ఇదిగో వచ్చెదనని, నేటికికూడా తనప్రయాణ సన్నాహాలను పూర్తిచేసుకొనుచునే ఉన్నది. ఇటలీదేశము బాల్కనులలో యుద్ధము ప్రారంభించి, గ్రీసురంగములో తగుల్కొని జర్మనుల సహాయ మపేక్షించినపుడు ఆగుము; ఆగుముఅనిరి. ఈరాక్ నందు తిరుగుబాటుచేసిన రషీదాలీ జర్మనుసహాయము నపేక్షించినపుడు తొందరపడకుడనియే సలహాయొసగబడినది. అట్లాంటిక్ మహాసముద్రములో జర్మనుల నౌకాధాటికి తాళజాలక బ్రిటను అమెరికను సహాయమును ఆశ్రయించినపుడు తొందరపడకుడనియే ప్రత్యుత్తరమువచ్చినది. క్రీట్ యుద్ధరంగములో బ్రిటను నష్టపడుతూ అమెరికాను కలవరించినను అదేజవాబు వచ్చింది. నేడు రుషియాకును, జర్మనీకిని పోరాటము తీవ్రముగ జరుగుచుండువేళలో, రష్యన్లు అడగకుండినను, తనఅభయహస్తమును జాచినది బ్రిటను. అమెరికా కూడా అహ్వా అంటుంది. నిజమైన సహాయం ఇవ్వమంటే ఆగుము, తొందరపడవద్దు అని వచ్చుచున్నది ప్రత్యుత్తరము. సిరియాలో విచీ ఫ్రెంచివారు బ్రిటిషువారి ధాటికోర్వలేక జర్మనులను సహాయము కోరితే, తొందరపడవద్దు అని జవాబువచ్చింది. ఆరుసంవత్సరాలుగా చీనాదేశము జపానుతో పోరాటము సాగించుచూ, అక్సిసురాజ్యాలకు ప్రబల శత్రువులగు మిత్రమండలివారిని సహాయము నడిగినపుడు తొందరపడవద్దు అంటారు. జపానుకు ప్రబలశత్రువైన రుష్యాకూడా, ఉపశమన సహాయం చేయునేగాని, వ్యవహారం పూర్తియగు మార్గాన్ని అన్వేషింపదు. జర్మనీ రుషియాలమధ్య నేడు జరుగుచుండు పోరాటం ప్రపంచ మహాసంగ్రామంలో ప్రధానఘట్టం కాబోతూఉంది. రుష్యా జర్మనీచేతులలో ఓడినదా, జపాను పురోభివృద్ధికి ఆటంకము కాగలదు. రుషియా గెలిచినదా జపానునకు అపాయకరమైన పరిస్థితులేర్పడక తప్పినదిగాదు. జపాను నేడు జర్మనీని నమ్ముకొని రుష్యామీద పడనా! జర్మనీకి యీయుద్ధంలో పరాజయం కలిగినా, యుద్ధమధ్యంలో సంధికుదిరినా, జపానుపరిస్థితియేమి?

జపాను ఒకవేళ నేడు జర్మనీతో కలసి, అక్సిసు రాజీసూత్రములకు కట్టువడి రుషియామీద యుద్ధము ప్రకటించెనా రుషియాకు నేడు బ్రిటను - అమెరికా లెవ్విధముగ సహాయము చేయజాలక యున్నవో, జర్మనీ - ఇటలీలుకూడా జపానునకు సహాయము చేయజాలవు. ప్రక్కలోని బల్లెములవలె కాచుకొనియుండు బ్రిటను-అమెరికనుల ప్రతిఘటనము దుర్భరముగాగలదు. ఈపరిస్థితులన్నింటిని గమనించియే కాబోలును జపాను మంత్రాంగమువారు అంతర్జాతీయ, రాజకీయవాతావరణమునంతా సావధానముగా సింహావలోకనము గావించి కావించి, తొందరపడరాదు; ఏమరి మాత్రము ఉండరాదు అని తీర్మానించుకున్నారు.

'కార్యనిర్వాహణ శాఖవారు ఏనాడుగాని తొందరపడ కూడదు. దీర్ఘచర్చలను గావించి, యొక తెన్నునకు వచ్చుటశాసననిర్మాతలపని' అనురాజనీతి సూత్రముకద్దు. పైన 'తొందరపడరాదు' అను సూత్రము నవలంబించిన దేశములగతియేమయ్యెనో చరిత్ర ఘోషపెట్టుచున్నది. నేటి ప్రపంచ యుద్ధమున కంతటికిని కార్యనిర్వాహక వర్గమువారు అదనెరిగి కార్యరంగమున కురుకకపోవుటయే కారణము. నెపోలియన్ చక్రవర్తి పతనమునకువాటర్లూ యుద్ధమునందు బ్లూచరుసేనాని కొన్ని క్షణము లాలసించుటయే కారణము. నార్వేయుద్ధములో జర్మనులు కొన్ని నిముసములు ముందడుగు వేయుటయే వారి అఖండవిజయానికి దోహదమైనది. రసియా జర్మనీపైపున బల్లెపు వ్రేటులను వేయనుండిన తరుణమున జర్మనీ అదనెఱిగి, ముందడుగు వేయుటవలన చరిత్ర వెనుకకు తిరిగింది. ప్రమాద సమయములందు ముందును తిన్న పాములవలె ప్రవర్తించుట అపాయకరమనియును, అదనెఱిగి వర్తించిన విజయప్రదమనియును సులభముగ తెలిసిపోవుచున్నది.

కాలము గడచిపోతూఉంది. మనమెందుకు తొందరపడేది. కాలమేసకల సమస్యలను సమన్వయించుకొన గలదను మూర్ఖ విశ్వాసమును అమెరీప్రభువుగారు వదలుకొనవలసిన తరుణమాసన్నమైనది. ఆసియాఖండమును జర్మనులు దిగమ్రింగిన తర్వాత ఇంగ్లండు మాత్రము క్షేమముగ నుండగలదని యెవరనగలరు? మనసర్వసేనాని ఆకిన్లెక్ ప్రభువుగారి దేశమునుండి బదిలీచేయబడి, పలికిన హితవాక్యములు సర్వదా అవలంబనీయములు. శత్రువులను దూరమునుండియే ప్రతిఘటించుట యుద్ధనీతిగానీ, నెత్తిమీదికి వచ్చునంతవరకునూ ఏమరియుండుట తగదుఅనిరి. ఇది ఒక ఇండియాపట్లనే కాదనియును, ఇంగ్లండుపట్లను ఈనీతియే క్షేమంకరమనియును, బ్రిటను సేనలను అచటనే కేంద్రీకరించి అన్యదేశములను శత్రువులు దిగమ్రింగునపుడు దూరకచూచుచూ ఉండుట మిలిటరీ నీతి కాదనియును 'తొందర పడరాదను' సిద్ధాంతము ప్రమాదకరమనియును మాసూచన. 'ఆలస్య మమృతం విషం' అనిరికదా పెద్దలు.

## వయోజన విద్య

ఏదో మనసులో వుంచుకొని, వయోజన విద్యాప్రచారంమీద గవర్నమెంటువారు ధ్వజమెత్తినారు. ఎత్తిన తర్వాత కాలం మారింది ఏకమ్యూనిష్టులమీద సంశయంతో ఈదెబ్బ తీసినారో, వారి మాతృకమైన రష్యాతో గర్చిలుమంత్రిగారు, హిట్లరు పుణ్యాన వియ్యమందినాడు. అమెరికా కూడా, అండగా నిలిచినట్లు పలుకుతూ వుంది. ఇక ఇండియాలోని కమ్యూనిష్టులమీద దండయాత్రలో ఏమి అర్థముంది. కమ్యూనిష్టులను మనసులో వుంచుకొని, బ్రహ్మాస్త్రం ప్రయోగించారు అఖిల విద్యాప్రచారక ప్రపంచంమీద. ఈబాణం చక్కగా సాగితే అసలు ప్రజా ప్రభుత్వ సిద్ధాంతాలకు పాతిపదికమైన, నిర్బంధ విద్యావిధానమునకు వేరుపురుగు అగుచున్నది.

సంశయము చాలాచెడ్డది. ఈఉద్యమంలో ఏమోవుందని మూలచ్ఛేదానికి గడంగడం దూరాలోచన కాదేమానని మాభయం.

## నెల్లూరుజిల్లా కాంగ్రెసువర్కర్ల సమావేశం

వైశాఖము ...పున 5 వ తేది జన... కాంగ్రెసు సేవకుల సమావేశము శ్రీ వెంకట్రామాగారు వమ్మటకు వసతిశాల... వాయిదావేయబడినట్లు తెలియుచున్న...

# రైతు లోకం

## పర్లాకిమిడి ఎస్టేటు రైతుమహాసభ

జూన్ నెల 4వ తేదీన లింగుపురం (గుమ్మ లాడ్స్)లో ఒరిస్సా రైతునాయకురాలు శ్రీమతి మాలతీదేవి గారి అధ్యక్షత క్రింద పర్లాకిమిడి ఎస్టేటు రైతుమహాసభ జరిగింది. కిల్ల అప్పలనాయుడు గారు పతాకోత్సవం జరిపారు. ఆహ్వానసంఘాధ్యక్షులు లోకల్ రామాతీనాయుడుగారు పర్లాకిమిడి ఎస్టేటు సెటిల్ మెంటు రేట్లవిషయంలో జరిగిన అక్రమాలనుగూర్చియు, ధనికవర్గము రైతుకూలీలను పీల్చి పిప్పిచేయుచున్న విధానములను గూర్చియు ఉపన్యసించిరి. సభలో జి. వి. రమణమూర్తి, క్యా హరికృష్ణ, మల్లి పెద్ద కృష్ణమూర్తి, కె. రామమూర్తి గార్లున్నూ, ఒరిస్సానాయకులు విజయదాసు, అప్పన్న పాత్రో మొదలగువారున్నూ పర్లాకిమిడి ఎస్టేటు శిస్తుల విషయాన్ని గురించిన్ని మాట్లాడిరి. సభ 5వ తేది గూడా జరిగినది. ఉపన్యాసాలనంతరం కొన్ని తీర్మానములు ఆమోదింపబడెను.

—లోకల్ రామాతీ.

★

## బెజవాడ తాలూకా రైతుసంఘం

20-6-41 న రైతుసంఘ సాధారణ సమావేశం బెజవాడ జిల్లా రైతుసంఘ కార్యాలయంలో శ్రీ కిలారు శివరామ కృష్ణయ్యగారి యాజమాన్యమున జరిగింది. వేసవికాల సెలవుల సమయంలో ప్రభుత్వమువారు సౌకర్యాలు కలిగించాలి అని, మహాజనసభ జూలై తే 10, 11, దులలో మైలవరం ఫిర్కాలోని నందిగామ గ్రామంలో జరుపవలసిందిగాను దానికి కాట్రగడ్డ వెంకటనారాయణరావుగారు (యం.యల్.ఎ.) ప్రారంభకులుగను శ్రీ గుంటక పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగను ఆహ్వానించుటకు నిర్ణయించారు. డిటన్యూలను వారివారి రాష్ట్రములకుపంపి వారికోర్కెలు నెరవేర్చవలసిందిగాను, వయోజన విద్యాప్రచారకేంద్రాలను గవర్నమెంటు నిషేధించినందులకుగా అసమ్మతిని తెలుపుచూ, తీర్మానించారు.

—కిలారు శివరామకృష్ణయ్య.

★

## తిప్పాయపాలెం ప్రాజెక్టు రైతుల జప్తుల విడుదల

తిప్పాయపాలెం ప్రాజెక్టు క్రింది రైతుల ఆస్తులపైన యున్న జప్తుల నన్నింటిని ఇదివరకు ఎకరము 1-కి రు 5/ లు ఉన్న శిస్తును రు 12/ లకు హెచ్చించి రైతులు చెల్లించలేకపోతే స్థిరచరాస్తులు, స్త్రీల మెడలలోని సొమ్ములు, చెవుల పోగులు, కమ్మలు, వస్త్రాలు, చేతుల గుంజలు, కడియములు, పుస్తెలు వెండి కంచాలు అన్నింటిని జప్తుచేసివుండి వాలాలలోని పంటకుప్పలు, గడ్డివాములు చెడిపోవునని ఆందోళన చేయగా జప్తులను విడుదల చేసినారు, అయినప్పటికి చాలావరకు గడ్డి గింజలు చెడిపోయినవి. పొలముపైన యున్న పైరులు గింజలు రాలిపోయి సగానికిసగము నష్టమైపోయినవి. శిస్తులు చెల్లించలేని రైతులకిది అగ్నికి గాలితోడైనట్లయినది. జప్తులలో నున్న అస్థులకు దినములు లెక్కకట్టి అప్పుల విడుదల చేసినారు. కాని శిస్తు ఇంకా తగ్గించలేదు.

—చేగిరెడ్డి బాలిరెడ్డి.

★

## బద్వేలితాలూకా రైతుమహాసభ

జూన్ 5వ తేది సాయంత్రం బద్వేలిలోని జాతీయ తాలూకా రైతుమహాసభ డాక్టర్ చెన్నప్పగారి అధ్యక్షత క్రింద జరిగినది. యం. నారసింహారెడ్డిగారు సభను ప్రారంభించిరి. చిన్నప్పరెడ్డిగారు ఎఱ్ఱజండాను ఎగురవేసిరి. బాలిరెడ్డి తదితర ప్రముఖులు సభలో పాల్గొనిరి. సభ ఉపన్యాసానంతరం కడపా, మలబారు రైతుసంఘ నిషేధానికి అసంతృప్తిని వెల్లడిస్తూ, డిటిన్యూలను విడుదల చేయవలెనని, తిప్పాయపాలెం సురంతం తీర్పుమనీ, ఫారెస్టు బాధలు తగ్గించమనీ, మున్నగు విషయములగూర్చి తీర్మానించిరి.

—పి. వి.

★

## నెల్లూరు జి॥ రై॥ మహాసభ

గత 5 తేదీ నెల్లూరు జి. రై. మహాసభ జరపడాన్ని గురించి ఆలోచించడానికి కందుకూర్లో రైతువర్కర్లంతా సమావేశమైరి. తాలూకా పెద్దలు పెరుమాళ్ళనాయుడుగారు, వెంచురామనాయుడుగార్లు రానందున మరుకోజాకు వాయిదా వేసుకొనిరి 6 తేది తిరుగా సింగరాయకొండలో పై నాయకులు కూడా సమావేశమైనారు. వారికి రైతుసంఘాలు కాంగ్రెసుకు వ్యతిరేక మేమోనిక తత్వానికి వ్యతిరేక మేమోననే సంశయభూతం ఆవేశించింది. అందువల్ల వారు ఈ తాలూకాలో వీలులేదన్నారు. రాధ, వెంకయ్య, తేవగిరి పాపం! ఎదురుజెప్పలేక పోయిరి చెంచయ్య సత్యాగ్రహి అపాటకు అదితాళం వేశాడు. పొదిలి వీరారెడ్డి, అలవల నరసింహం గార్గిను పొదిలిలోనన్నా జరపండయ్యా అని కోరారు. ఆ వివరం ముందు.

—ఒక రైతు.

★

## కృష్ణ జి. రై. సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము

16-6-41 తేదిన జరిగిన ఈ సమావేశంలో ఈ క్రింద వాంశములను గురించి చర్చలు జరిగినవి:

రిమేడింగు సిస్టం రైతులకు లాభకారి కాదనియును, చెరువునీటితో తడిపినఆకుమళ్లను పెనాల్టీలు వెయ్యడం అన్యాయమనీ, యుద్ధనిధి వసూళ్ల నిర్బంధాలు దుర్భరంగా వున్నాయిఅనీ, డిటిన్యూలపై నిర్బంధాలను సడలించాలి అనీ, వయోజన విద్యాకేంద్రాలను గవర్నమెంటు నిషేధించుట అన్యాయమనీ తీర్మానించారు.

—పి. వి.

Radios of Quality **LisseN** All British Made

*Consult:*

RADIO MART

Radio & Electrical Engineers,

*Trunk Road :: :: NELLORE.*

నకలు మందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన

దివ్యామృతము

అమృతాంజనము







తామర మందు

సకల విధములైన చర్మ వ్యాధులను

రెండేపూతలతో

నిర్మూలము చేయును

మునిపుంగవుని మహామహిమ.

రు 5000 బహుమతి

24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.

'గోల్డన్ పిల్సు' అత్యాశ్చర్యమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవించ మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సంవత్సరముల చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి, పెరుగును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరక బలహీనత మున్నగువాటి బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవనపటుత్వమునిచ్చును. దీని అద్భుతప్రభావమును వృద్ధులగుండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడి చూచిరి, వాడిన ఆకులుగూడ మళ్లీ మామూలురంగువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నూటికి నూరురెట్లధికమగును. వెంటనే 'గోల్డన్ పిల్సు' సేవింప మొదలిడుడు. మందు సేవించుటకుముందు మీ తూనికచూచి తర్వాత వారముతాలి తేడా గమనించండి.

హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు యెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషుల ప్రేమ వృద్ధిపొందించుటకు యింతకంటె వేరొక్కటి లేవు.

30 దినాలు సీసా 5—0—0

15 దినాలు ,, 3—0—0

డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు



బ్రిటిష్ సేనయొక్క రాయల్ ఇంజనీర్లు, యుద్ధసమయంలో నదులు దాటవలసి వచ్చినప్పుడు, త్వరగా పలా బ్రిడ్జిలు నిర్మించాలసింది ఆలోచిస్తున్నారు.

# యుద్ధపురాణం

—*—

(మొదటిపేజీ కొరవ)

——

ప్రధాని చర్చిల్ గారి గంభీరవాక్యములూ, రూజువెల్టుగారి కార్యశూరత ఎంతో ప్రోత్సాహం కలిగిస్తూవుంది.

## ఇండియా కర్తవ్యము

ఇండియా సర్వసేనాని ఆకెన్లెక్ గారిని మధ్యప్రాంత్యాలకు పంపి, ఆ యుద్ధరంగాలలో ఆరితేరిన వేవల్ గారిని వారిస్థానే ఇండియా సర్వసేనానిగా నియమించారు. ఈమార్పు బ్రిటిషువారి దూరదృష్టిని, ముందు జాగ్రతను, సూచిస్తూంది. ఆకెన్లెక్ గారి వీడ్కోలు ఉపన్యాసం గమనించతగినది. శత్రువును ఎంత దూరము నుండి ఎదుర్కొనగలమో, అంతదూరమునకు మన సైన్యాలను, మన విమానాలను పంపడం శ్రేయస్కరమన్నారు.

దీనిఅర్థం గంభీరమైంది. ఇండియా ప్రజలందరూ తమ తమ కర్తవ్యములను గ్రహించి, అభిప్రాయ భేదములను మరచి మన స్వదేశరక్షణమే ప్రధానలక్ష్యంగా నుంచుకొని ఎట్టి త్యాగమునకైనను సంసిద్ధులగుట ఆవశ్యవసరము.

## జపాను వైఖరి

ఈ సమయంలో జపాను వైఖరి అగమ్యంగావుంది. ఒకప్పుడు జపాను ప్రధాని 500 మిలియనుల ఆసియా ప్రజల స్వాతంత్ర్యరక్షణ భారం తనది అని ప్రవచించాడు. ఇందులో దురుద్దేశం లేకపోలేదు. కొన్ని యుద్ధనావలు ట్రాయిజర్లు, యూబోట్లు పసిఫిక్ సముద్రంలో దక్షిణదిశకు వచ్చినవని వార్తలు. తాయిలండు రాజకీయములలో జపాను జోక్యము కల్పించుకొనక పోలేదు. జపాను లక్ష్యము ఆస్ట్రేలియా సింగపూరులో, డచ్చిద్వీపములో తెలియుటలేదు. ఏదెట్లున్నను, తగుజాగ్రతగ మెలగుట ఇండియా ప్రభుత్వమువారివిధి.

## రష్యా యుద్ధము.

రష్యాయానియంత స్టాలిన్ జర్మనీ రుష్యా యుద్ధపరిస్థితులనుగురించి ఈలాగున ప్రకటించాడు.

"జర్మనులు లిథూనియాను పూర్తిగా ఆక్రమించారు. లట్వియాలో ఎక్కువభాగం పోయింది. బెల్లరుష్యాలో పడమటిభాగం శత్రువులవశమైంది. ఉక్రేన్ పశ్చిమప్రాంత్యములు మన చేతుల నుండి జారిపోయినవి. మనము ఇంకా ఫిరంగులను, మరఫిరంగులనూ, గుండ్లనూ, టాంకులనూ తయారు చేయాలెను" మాస్కోకు 250 మైళ్లలో శత్రువులున్నారు.

## జర్మను ప్రకటన.

బెర్లిన్ స్టాకరంగములో 100,000 ఖైదీలు, 400 టాంకులు, 300 ఫిరంగులు జర్మనులకు వశమైనవి. పిన్స్కు ప్రదేశాలవద్ద ..... సమీపంలో 100 గన్నులుటాంకులు ధ్వంసము చేయబడినవి. ——

ప్పడు కొలదీ జర్మనీ మిలిటరీ సన్నాహములు ఏలాగా పంపకం చేయబడుతవో గమనించాలి. జర్మనుల యుద్ధదేవతకుగలపని అతీతము. బ్రిటను తో సమయంచూచి చేతులు కలపాలి. జయించిన రాజ్యాలు అదనుచూచి తలఎత్తడానికి ప్రయత్నించడం సహజం. అవి తలఎత్తకుండా నిరంతరం పోలీసుపనిచేస్తూ కాపలాలనం పొగిస్తుండాలి.

జర్మనులు పోలెండు, డెన్మార్కు, నార్వే, హాలెండు, బెల్జియం, ఫ్రాన్సులందు బడసిన అప్రతిమాన విజయములను విన్నవారు జర్మను బలగము యెంతవుందునోయని విభ్రమపడ్డారు. ఈయుద్ధాలను నడిపించిన వారింతకూ 250,000 నిపుణులు. వీరికిగల విమానప్రావీణ్యము అగ్రగణ్య

# హిట్లరు ఏలాగా ఐరోపాను కబళించాడో చూడండి!

—●—

ఆకాశబలము - నౌకాబలము - కాల్బలముల పంపకము.

—●—

జర్మను కాల్బలమొకచోట కేంద్రీకరింపబడియుండలేదన్నాడు ఈమధ్య క్యాప్టెన్ హాల్. ఒక కాల్బలమేకాదు. నౌకాబలము, విమానబలము కూడా ఒకచోట నిలువచేయబడి యుండలేదు. క్షేత్ర యాత్రకు వాతావరణము అనుకూలముగ రే మైనది. లెక్కవేస్తే జర్మను సైన్యమంతా 4 మిలియనులకు మించదు. శేషించిన బలగమంతా, ఆయుధాగారాల్లో పనిచేసేవారు. వ్యవసాయం చేసేవారు. జర్మను నౌకాదళములో 500,000 మందీ, లఫ్టువాఫ్‌దళంలో 500,000 మంది ఉన్నారు. ఇక మిగిలిన కాల్బలమంతా కలిసి 3,300,000 ఉంటారు. ఒక జర్మను డివిజనులో 15000 ఉంటారు. హిట్లరుకు 220 డివిజనులు కలవని ప్రతీతి. వీరిలో 2/3 మంచి అనుభవం గలిగినవారు.

## నాజీ కాల్బలము: విమానదళము

నాజీదళములను ఐరోపాలో యేవిధముగా పంచియుంచేది యీవిధంగా ఉంటుందని ఊహింపబడుతూవుంది. 220 డివిజనులలో 10 నార్వేలోను, ఒక డెన్మార్కులోను, జర్మనువారుయున్న ములను, హాలెండు, బెల్జియములలోను, 75 డివిజనులు ఫ్రాన్సులోను నిలుకడచేసియున్నవి. ఇవి కాకుండా హాలెండు, బెల్జియం, ఫ్రాన్సులలో 2 పాంజరుడివిజనులుగలవు. తూర్పుప్రష్యా, పోలెండులలో రుష్యాదేశను పెద్దసైన్యముంది. 40 కాల్బల డివిజనులు, 3 పాంజరు డివిజనులుగలవు. ఆస్ట్రియాలో 10 ..... డివిజనులును, ఒక పాంజరదళమును ఉన్నవి. జెకోస్లొవేకియాలో 10 కాల్బలదళములును, బాల్కనులలో క్రొత్తగా పంపబడినవి కలిసి 20 కాల్బల దళములును, 3 పాంజరుదళములును గలవు. అసలు జర్మనీలో 15 దళములుమాత్రమే ఉన్నవి. ఈదళాలు కేవలం రక్షకదళమయ్యేవాళ్లే.

జర్మను బలమంతా ఫ్రెంచి, బెల్జియం, పోలెండుతీరాలలో విడపిఉంది. దీనిఅర్థం బ్రిటను మీద జర్మనీదృష్టి కేంద్రీకరించిందని అవీ. తూర్పు ప్రష్యాలోను పోలెండులోను సైన్యాలనెందుకు చేర్చిరో మనకిప్పుడు తెలిసిపోయింది. జెకోస్లొవేకియా, ఆస్ట్రియాలలోని దళములు అటు బాల్కనులలోకిగాని, ఇటు ఇటలీలోకిగాని బయలుదేరుట కనుకూలంగా నిలువచేయబడి యున్నవి.

## లఫ్టువాఫ్ దళము

జర్మనుల యంత్రబలము 12000 ఉంటుందని అంచనావేయబడింది. ఈ యంత్రములుకూడా నేవలనొకే విభిన్న ప్రదేశాలలో సరదబడిఉంది బ్రిటనుమీదకే ముఖ్యంగా కేంద్రీకరింపబడినది.

జర్మని విమానదళములో 7 విమాన నౌకాదళములును, నిపుణులైన బోధకదళములును ఒక సరఫరాదళమును గలవు. వీనిలో మూడు విమానదళములు బ్రిటను మీదికి గురిచేయబడియున్నవి. ఈ దళములసంఖ్య 4000 యంత్రములు. శేషించిన 4 విమాన నౌకాదళములు రుష్యా సరిహద్దులలోను, రుమేనియా, సిసిలీ, ఆస్ట్రియా హంగరీలలోగలవు. పారిశ్రామిక కేంద్రాలను ఇవి ముఖ్యంగా కాపాడుచుండును.

4000 మైళ్ల సముద్రతీరము హిట్లరుకు పాడా క్రాంతమైంది. గాని బ్రిటిషునౌకాదళము బ్రిటను తీరమును కాపాడునట్లు తీరమును జర్మను నౌకలు కాపాడజాలవు.

జర్మనీ ఐరోపాఅంతా దిగ్విజయించినానని బడాయీలు కొట్టినా, సముద్రపు ముట్టడినుండి విడువలేకున్నది. ఈ ముట్టడిని ఛేదించుటకు విమానాలతోను నౌకలతోను జర్మనీ తీవ్రప్రయత్నములుచేయుచున్నది.

ఇటలీ నౌకాబలము దక్కగా పనిచేసియుండినా, ఫ్రెంచినౌకలు జర్మనీ స్వాధీనమైనా దానిఫలితం మరొకవిధంగా పరిణమించియుండేది. తానొకటి తలచితే దైవమొకటి తలుస్తుంది.


వాహినీవారి

# దేవత

మీతోపాటే "దేవత" కూడా త్వరలో మిమ్మల్ని కలుసుకోవాలనుకుంది. తయారైంది. కాని మిత్రులు—పోషకులు—మరికొంతకాలం ఆగి బయలుదేరితే మంచిదన్నారు. కాలజ్ఞుల మాట మన్నించి తీరాలి. ఆ ఫలితంగా నేటి ఆంధ్రదేశ ప్రయాణం వాయిదా పడింది. ఈపాటి మార్పును, ఆలస్యాన్ని మీరు మన్నిస్తారని ఆమె నమ్మకం.

అయితే ఆమె దర్శనానికి మద్రాస్ పౌరులు తహతహ పడుతున్నారు. తొందరపెడుతున్నారు. వారిని నిరుత్సాహపరచడం ఆమెకిష్టంలేదు. అందుకని వినూతనాలంకారాలతో—విశ్వవిఖ్యాతమైన "వెస్టరన్ ఎలెక్ట్రిక్ మైక్రోఫోనిక్ మాస్టర్ సౌండ్ సిస్టం"తో మనోహరంగా ఆహ్వానిస్తున్న మదరాస్ పారగన్ టాకీసులో 4-7-41 నుంచి రసమూర్తుల రాకకు ఎదురుచూస్తూ ఉంటుంది.

సెప్టెంబరులో— దసరా పండుగలకి దేవత తక్కిన కేంద్రాలలో ప్రాత మిత్రులను పరామర్శించటానికి — కొత్త మిత్రులను కూర్చుకోడానికి పయనం కట్టుతుంది.

అందాకా: మరి సెలవు.

వాహినీ పిక్చర్సు లిమిటెడ్.

VAUHINI PICTURES


——

## ప్రయోజనవిద్యా నిషేధ నిరసనసభ.

2.7.41 సాయంత్రం నెల్లూరులో తిప్పరాజువారిసత్రమువద్ద శ్రీ ..... రాఘవయ్యగారి అధ్యక్షతను ప్రయోజనవిద్యానిషేధమును గురించి నిరసనము ..... సభజరిగింది. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ప్రధానోపన్యాసకులు. నిరసనతీర్మానమును, చింతామణిగారి ఆకస్మిక మరణమునకు సానుభూతి తీర్మానమును గావింపబడినవి.

——

Printer Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.